ANDHRA JYOTHI

6 APR 2020



## యానాంలో పేదలకు ఉచిత భోజనం

యానాం, ఏప్రిల్ 5: యానాం వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు ఉచితంగా భోజనం అందించారు. గతంలో రూ.5కే భోజనం అందించేవారు. లాక్‌డౌన్ ముగిసే వరకు రోజుకు మూడు వేల మందికి భోజనం ఉచితంగా అందిస్తామని మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. యానాం శివారు ప్రాంతంలో ఉచితంగా కూరగాయల పంపిణీని ప్రారంభించారు. ప్రతి కుటుంబానికి రెండు సబ్బులు, మాస్కులు అందజేశారు.

ANDHRA PRABHA

6 APR 2020

## ఓల్డేజ్ హోమ్ ఆధ్వర్యంలో కాయకూరల కిట్లు పంపిణీ

**యానాం ప్రభన్యూస్ :** కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో ఓల్డ్ ఏజ్ హోమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లాడి కృష్ణారావు ఆదేశాల మేరకు ఆదివారం ఆరు వేల మందికి ఉచితంగా కాయకూరల కిట్లును పంపిణీ చేశారు. ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా వైరస్ భారతదేశంలో వ్యాప్తి చెందకుండా నియంత్రించే చర్యల్లో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించి లాక్‌డౌన్ నేపథ్యంలో ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం విదితమే. ఈ మేరకు ఓల్డ్ ఏజ్ హోమ్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా యానాంలోని ప్రతి ఇంటికి కాయకూరలు కిట్లును మంత్రి మల్లాడి పంఫిణీ చేపట్టారు. సుమారు 20వేల మందికి ఈ కిట్లు అందించనున్నారు. సావిత్రి నగర్, గిరియాంపెట, దరియాల తిప్ప, పరంపేట, న్యూ రాజీవ్ నగర్,అయ్యన్న నగర్, వైయస్సార్ నగర్, మాకా గార్డెన్, చెల్లి గార్డెన్ ,కూరసాంపేట తదితర గ్రామాలలోని ప్రజలకు ఇంటింటికి కాయకూరలను అందించారు.

PRAJA SAKTHI

6 APR 2020

**యానాం :** ఓల్డేజ్ హోమ్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా వ్యవస్థాపక అధ్యక్షుడు, మంత్రి మల్లాది కృష్ణారావు ఆదేశాల మేరకు ఆదివారం ఇంటింటికీ కూరగాయలను పంపిణీ చేశారు. 16,500 కుటుంబాలకు వీటిని అందించనున్నారు. తొలిరోజు సావిత్రి నగర్, గిరియంపేట, దరియాలతిప్పల్లో పంపిణీ చేశారు.

ENADU

6 APR 2020 6 APR 2020

● **యానాం:** యానాం వృద్ధాశ్రమం సంస్థ నియోజకవర్గంలో ఆదివారం వ్యవస్థాపక ఛైర్మన్ మల్లాడి కృష్ణారావు ఆదేశాలతో కూరగాయల కిట్లు అందజేశారు.